
తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్: గద్దం నారాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
శుక్రవారం
28 జూన్ 2024
సంపుటి : 02
సంచిక : 25
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

- పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం
- రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ఆధారంగా ముందుకు
- మౌలిక వసతులు కల్పలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది
- నీట్, నెట్ పేపర్ లీకేజీపై కొనసాగుతున్న దర్యాప్తు
- ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

# దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి





**తరంగాలు-న్యూఢిల్లీ,**

దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆకాంక్షించారు..పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ఆధారంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పెట్టుబడులు, ఉపాధి కల్పనకు ప్రాధాన్య మిచ్చామని తెలిపారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాల నాలుగోరోజు ఆమె పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడారు. గత పదేళ్లలో కేంద్రప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు.. రానున్న ఐదేళ్లలో ప్రభుత్వ ప్రాధాన్యతలను ఆమె తన ప్రసంగంలో వివరించారు. మొదటగా ఆమె కొత్తగా గెలిచిన ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజల విశ్వాసం గెలిచి లోక్‌సభకు ఎన్నికయ్యా రన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రతి సభ్యుడు నెరవేరుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రథమ కర్తవ్యంగా ఎంపీలు పనిచేయాలన్నారు. ప్రజల సుస్థిరతకు పట్టాం కట్టారని.. విశ్వమంతా దేశంలో జరిగిన ఎన్నికలను పరిశీలించిందన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను

-మిగతా 2 లో

## మోడీతో కుమ్మక్కయిన సిఎం రేవంత్ రెడ్డి



- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు
- సింగరేణిని ప్రైవేటీకరించేందుకే బొగ్గు గనుల వేలం

హైదరాబాద్,
సింగరేణిని ప్రైవేటీకరించేందుకే తెలంగాణ బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలం వేసిందని

-మిగతా 2 లో

## నీట్ లీకేజీపై దర్యాప్తు ముమ్మరం




**-బీహార్‌లో ఇద్దరిని అరెస్ట్ సిబిఐ**

న్యూఢిల్లీ ,నీట్-యూజీ 2024 పరీక్ష పేపర్ లీక్ కేసు దర్యాప్తును సీబీఐ వేగవంతం చేసింది. దీనికి సంబంధించి అరెస్టులు మొదలుపెట్టింది. ఈ కేసుతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్న మనీశ్ ప్రకాశ్, అశుతోష్‌ను బిహార్‌లోని పట్నాలో అదుపులోకి తీసుకొంది. ఈ కేసులో లీకైన పేపర్‌ను పొందిన విద్యార్థులను మనీశ్ తన కారులోనే తరలించినట్లు గుర్తించారు. వీరిలో రెండు డజన్ల మందికి అతడే ఒక రూమ్

-మిగతా 2 లో



# దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

(మొదటి తరువాయి)

నెరవేర్చే దిశగా ముందుకెళ్తోందన్నారు. అభివృద్ధిలో తమ ప్రభుత్వం పరుగులు పెడుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. మౌలిక వసతలు కల్పలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని.. రైతలు?, మహిళలు, యువత సాధికరత దిశగా ప్రభుత్వం పయనిస్తోందన్నారు. సిఎఎ ప్రకారం శరణార్థులకు ప్రభుత్వం పౌరసత్వం మంజూరు చేయడం ప్రారంభించిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కించపరిచే ప్రతి ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. దేశ ఖ్యాతిని దిగజార్చేలా ఎవరూ వ్యవహరించకూడదని అన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం మరో కీలక నిర్ణయం తీసుకోబోతున్నామన్నారు. 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ ఆయుష్మాన్ భారత్ కింద ఉచిత ఆరోగ్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. గతంలో తీసుకొచ్చిన ఎన్నో సంస్కరణలతో దేశంలో ఎన్నో మార్పులు తీసుకురాగలిగామని చెప్పారు. జీఎస్టీ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో వాణిజ్యం, వ్యాపార కార్యకలాపాలు సులభతరమయ్యాయన్నారు. దేశ ప్రజలు సుస్థిరతకు పట్టం కట్టారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సుస్థిరత, నిజాయతీని నమ్మారని అన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. పంటలకు మద్దతు ధరకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని.. ప్రజాక్షేమం కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నామని.. రైతుల సంక్షేమం కోసం అతి పెద్ద నెట్‌వర్క్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో అడవుల విస్తరణ ఉంటుందన్నారు. ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఆయుష్మాన్ భారత్‌తో దేశ ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తున్నామని, చిన్నరైతులకు పీఎం సమ్మాన్ నిధి ఏర్పాటు చేసినట్లు రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని, పెట్టుబడులు, ఉపాధికల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలను ప్రజలు విశ్వసించారని.. ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరిగిందని రాష్ట్రపతి తెలిపారు. ప్రపంచవ్యాప్త డిమాండ్ మేరకు భారత్ ఉత్పత్తులు అందిస్తోందన్నారు. ఆరోగ్య రంగంలో భారత్ అగ్రగామిగా ఉందని తెలిపారు. తమ దేశం వేగంగా పురోగతి సాధిస్తోందన్నారు. దేశంలో పేపర్ లీకేజీ ఘటనలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. నీట్, నెట్ పేపర్ లీకేజీపై ఆమె తన ప్రసంగంలో మాట్లాడుతూ.. దర్యాప్తు కొనసాగుతుందన్నారు. పేపర్ లీకేజీపై నిష్పక్షపాతంగా విచారణ జరుగుతోందన్నారు. నిందితులపై చర్యలు తప్పవన్నారు. పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడం ప్రభుత్వ జవాబుదారీతనాన్ని తెలియజేస్తుందన్నారు. అలాగే దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత దేశంలో సంపూర్ణ మెజారిటీతో సుస్థిర ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలు మూడోసారి విశ్వాసం చూపించారని తెలిపారు. ప్రతి భారతీయుడి ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నెరవేర్చగలదని రాష్ట్రపతి తెలిపారు. 18వ లోక్‌సభ అమృత కాలం ప్రారంభ సంవత్సరాల్లో ఏర్పడిందన్నారు. త్వరలోనే ఈ ప్రభుత్వం తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుందని తెలిపారు. ఈ బడ్జెట్ ప్రభుత్వ ఆర్థిక విధానాలను తెలియజేయడంతో పాటు అనేక కీలక నిర్ణయాలు బడ్జెట్‌లో ఉండే అవకాశాలున్నాయనే సంకేతాలను రాష్ట్రపతి తన ప్రసంగం ద్వారా ఇచ్చారు. దాదాపు 64 కోట్ల మంది ఓటర్లు తమ కర్తవ్యాన్ని ఉత్సాహంగా నిర్వర్తించారన్నారు. ఈసారి మహిళలు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. కశ్మీర్ లోయలో రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదైందని తెలిపారు.

రాష్ట్రపతి ప్రసంగిస్తున్నంత సేపు ప్రధాని మోడీ సహా అధికార సభ్యులు బల్లలు చరిచారు.

# నిలకడగా అద్వానీ ఆరోగ్యం

**-వృద్ధాప్య సంబందిత ఆరోగ్య సమస్యలు**
**-యూరాలజీ వైద్యుల పర్యవేక్షణలో వైద్యం**
**-ఎయిమ్స్ వైద్యుల ప్రకటన**

తరంగాలు-న్యూఢిల్లీ,

బీజేపీ అగ్రనేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఎయిమ్స్ ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఆయన్ని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపాయి. ప్రస్తుతం అద్వానీ వయసు 96 ఏళ్లు. వయో సంబంధిత అనారోగ్య సమస్యలతోనే ఆయనను ఆస్పత్రిలో చేర్చినట్టు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. మూడు నెలల కిందటే కేంద్ర ప్రభుత్వం అద్వానీకి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రదానం చేసిన విషయం తెలిసిందే. వృద్దాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న అద్వానీ రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ అవార్డుల కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు. దీంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా అద్వానీ నివాసానికి వెళ్లి పురస్కారాన్ని అందించారు. మాజీ ఉప ప్రధాని, బీజేపీ సీనియర్ నేత లాల్ కృష్ణ అద్వానీ ఆరోగ్యం క్షీణించడంతో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేర్పించారు. వృద్దాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయనను బుధవారం రాత్రి 10.30 గంటలకు ఎయిమ్స్‌లో చేర్చారు. అద్వానీకి యూరాలజీకి



సంబంధించిన సమస్యలు ఉన్నాయి. యూరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అమలేష్ సేథ్ ఆధ్వర్యంలో ఆయన చికిత్స పొందుతున్నారు. అద్వానీ మెడికల్ బులెటిన్‌ను ఎయిమ్స్ వైద్యులు, వైద్య నిపుణులు త్వరలో విడుదల చేయనున్నారు. ఎల్‌కే అద్వానీ దేశ అత్యున్నత పౌర గౌరవ పురస్కారమైన భారతరత్నను ఈ ఏడాది 2024లోనే స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎల్‌కే అద్వానీ నివాసానికి వెళ్లి భారతరత్నతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కూడా పాల్గొన్నారు. అద్వానీ ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆయన నివాసంలోనే ఆయనకు భారతరత్నను ప్రదానం చేశారు. ఎల్‌కే అద్వానీ 1927 నవంబర్ 8న అవిభాజ్య భారతదేశంలో, ప్రస్తుత పాకిస్థాన్‌లోని కరాచీలో జన్మించారు. సెప్టెంబర్ 12, 1947న పాకిస్థాన్‌ను విడిచిపెట్టి అతని కుటుంబం భారతదేశానికి వచ్చిందని ఆయన ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. లాల్ కృష్ణ అద్వానీకి ఒక కుమార్తె ప్రతిభా అద్వానీ, కుమారుడు జయంత్ అద్వానీ ఉన్నారు. అద్వానీ కొడుకు, కుతురు ఇద్దరూ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరాచీలోని సెయింట్ పాట్రిక్స్ స్కూల్ నుంచి తన ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. విభజన తర్వాత భారతదేశంలోని ముంబైలోని ప్రభుత్వ న్యాయ కళాశాల నుంచి న్యాయ పట్టా అందుకున్నారు. అద్వానీ ఫిబ్రవరి 25, 1965న కమల అద్వానీని వివాహం చేసుకున్నారు. అద్వానీ దేశభక్తి కారణంగా ఆర్ఎస్ఎస్ వైపు మొగ్గు చూపారు. 1947లో దేశానికి స్వాతంత్యం వచ్చినప్పుడు, లాల్ కృష్ణ అద్వానీ ఈ స్వాతంత్ర్య వేడుకలను జరుపుకోలేకపోయారు. ఎందుకంటే అప్పుడు ఆయన పాకిస్తాన్‌లో ఉన్నారు. దేశ విభజన తర్వాత కరాచీ నుంచి ఢిల్లీకి వచ్చి రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సంఘ్ ప్రచారక్‌గా చాలా కాలం పనిచేశారు. 1947 నుంచి 1951 వరకు కరాచీ శాఖ ఖా కార్యదర్శిగా, భరత్‌పూర్, అల్వార్, బుండి, కోట, ఝులావర్‌లలో ఖా కార్యక్రమాలను నిర్వహించారు.

# పిసిసి చీఫ్ కోసం కాంగ్రెస్ కసరత్తు

**-ఎవిరిని నియమించినా కలిసి పనిచేస్తానని వెల్లడి**
**-రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చానన్న తృప్తి**
**-తన పదవీకాలం ముగిసిందన్న సిఎం రేవంత్ రెడ్డి**
**-సోనియాతో మధుయాష్కీ,మహేశ్ కుమార్ గౌడ్‌ల భేటీ**
**-పిసిసి కోసం పోటీ పడుతున్న పలువురు సినయర్ నేతలు**

తరంగాలు-న్యూఢిల్లీ,

టీపీసీసీ అధ్యక్షుడిగా కొత్తవారిని నియమించేందుకు ఏఐసీసీ కసరత్తు చేస్తోందనే ప్రచారం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పీసీసీ అధ్యక్ష పదవీకాలం ముగిసిందని అన్నారు. పీసీసీ కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా వారితో కలిసి పని చేస్తానని, అధ్యక్షుడి నియామకంపై తనకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏదీ లేదని ఆయన స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎవర్ని నియమించినా వారితో కలిసి పనిచేయడమే తన బాధ్యత అని అన్నారు. తాను టీపీసీసీగా ఉన్న కాలంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచామని ఆయన అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికలకు మించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్



పార్టీకి ఓటింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు. ఇక కేసీఆర్ పూర్తిగా చేతులెత్తేయడం వల్లే బీజేపీకి లాభం జరిగిందని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లు వచ్చిన చోట తాము గెలిచామని, బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిన చోట బీజేపీ గెలిచిందని అన్నారు. తాను కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేసీఆర్‌కు గద్దె దింపాలన్న తన జీవిత లక్ష్యం నెరవేరిందని అన్నారు. ముఖ్యమంత్రిగా నా రెండో కల నెరవేరింది. బీఆర్ఎస్‌ను లోక్‌సభభలో జీరో చేశాను. ఆ పార్టీని సున్నా చేయాలన్న కోరిక కూడా నెరవేరింది. తెలంగాణను పునర్నిర్మించడమే ఇప్పుడు నా ముందున్న ఏకైక లక్ష్యం. కేసీఆర్ పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసం అయిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మరోవైపు తెలంగాణ పీసీసీ చీఫ్ ఎన్నికపై అధిష్ఠానం కసరత్తు పూర్తి చేసిందని తెలుస్తోంది. ముఖ్య నాయకులను అందుబాటులో ఉండాలని ఏఐసీసీ ఆదేశించింది. రాత్రి 8 గంటలకు ముఖ్య నాయకులతో సీఎం రేవంత్.. ఇంఛార్జి దీపా దాస్ మూన్షి సమావేశం అవుతారు. ఆ తర్వాత ప్రకటన ఉంటుంది. ఇప్పటికే ఆశావహులు తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. పార్లమెంట్ హాల్‌లో సోనియాగాంధీని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ కలిసి చర్చించారు. తమ పేర్లను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ పార్టీని గెలిపించారు. ఆయనకు సీఎం పదవి వచ్చింది. ఇక పార్టీ బాధ్యతల నుంచి ఆయనను తప్పించి వేరే వారికి ఇస్తారని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. కానీ అది ప్రచారంగానే ఉంది. లోక్ సభ ఎన్నికలు అయిపోయాయి. ఈ నెల 27వ తేదీతో అంటే గురువారంతోనే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడై 3 సంవత్సరాలు పూర్తి అవుతోంది. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనల ప్రకారం పీసీసీ చీఫ్ పదవికాలం

# నీట్ లీకేజీపై దర్యాప్తు ముమ్మరం

(మొదటి తరువాయి)

కూడా బుక్ చేసినట్లు తెలుస్తోంది. ఇక రెండో నిందితుడైన అశుతోష్ పేపర్ లీక్‌లో భాగస్వాములైన విద్యార్థులకు తన ఇంట్లోనే ఆశ్రయం కల్పించాడు. ఇప్పటికే పేపర్ లీక్‌కు సంబంధించి సీబీఐ క్రిమినల్ కేసు నమోదు చేసింది. దీంతోపాటు బిహార్, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాలు నమోదుచేసిన అభియోగాలను కూడా తమకు బదలాయించాలని నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే గుజరాత్‌లోని గోద్రా తాలుకా పోలీస్‌స్టేషన్‌లో మాల్‌ప్రాక్టీస్‌పై ఓ ఎఫ్ఐఆర్ నమోదైంది. సీబీఐ మొత్తం ఈ వ్యవహారంలో ఆరు కేసులను దర్యాప్తు చేస్తోంది. నీట్-యూజీ 2024 పరీక్షను దేశవ్యాప్తంగా మే 5వ తేదీన నిర్వహించింది. దీనికి 24 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పేపర్ బిహార్, గుజరాత్ రాష్ట్రాల్లో లీకైనట్లు ఇటీవల కాలంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ మధ్యలోనే జూన్ 4న ఎన్‌టీఏ ఫలితాలు ప్రకటించడం వివాదాస్పదంగా మారింది. దీంతో కేంద్రం కూడా ఈ వ్యవహారంపై దృష్టి సారించింది.

# మోడీతో కుమ్మక్కయిన సిఎం రేవంత్ రెడ్డి

(మొదటి తరువాయి)

శ్రేణులతోపాటు బొగ్గు గని కార్మిక సంఘం నాయకులతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వంతో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కై.. బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అందుకే సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆ తర్వాత సింగరేణి నష్టాల్లో ఉందంటూ పెట్టుబడుల ఉపసంహరణ కోసం రంగం సిద్ధం చేస్తున్నారని విమర్శించారు. అయితే కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై సింగరేణి గనులను అమ్మకానికి పెట్టిన విషయం.. ప్రతి సింగరేణి కార్మికుని అర్థమవుతోందన్నారు. ఇక తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన సకల జనుల సమ్మె కారణంగా సింగరేణి ప్రాధాన్యతను దేశం గుర్తించిందని చెప్పారు.

# రైతుబంధు ఎప్పడిస్తారో చెప్పండి

**-జడ్పీ సమావేశంలో హరీష్ రావు డిమాండ్**



తరంగాలు-,సిద్దిపేట

: రైతు బందు డబ్బులు ఎప్పుడు వేస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రశ్నించారు. రైతుభరోసా విధివిధానాలు ఏమిటని అడిగారు. రైతుబంధు పంట అయ్యాక ఇస్తారా?.. పంట ముందు ఇస్తారా? అంటూ హరీష్ రావు ప్రశ్నల వర్షం కురిపించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘంలో జడ్పీ చైర్మన్ రోజా శర్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి ఎమ్మెల్యేలు హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాను పదవ తరగతి ఫలితాల్లో రెండవ స్థానంలో నిలిపినందుకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. నాలుగు నెలల మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతాలు వెంటనే విడుదల చేయాలి. విద్యార్థులకు ఒక్క జత బట్టలు మాత్రమే ఇచ్చారు. రెండవ జత బట్టలు అన్ని జిల్లాలకు ఇచ్చినట్లు సిద్దిపేట జిల్లకు వెంటనే ఇవ్వాలి. మన ఊరు మన బడి మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి ఇవ్వాల్సిన బిల్లులు ఇవ్వాలి. ఉపాధి హామీ పథకంలో సీసీ రోడ్ పోసిన కాంట్రాక్టర్‌లకు 7నెలల నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలల ఆసరా పెన్షన్‌లు రాలేదు. సకాలంలో పెన్షన్ రాక వృద్దులు ఇబ్బంది పడుతున్నారు. కాళేశ్వరం కాలువలలో మట్టి పడి నీటి విడుదలలో ఇబ్బంది ఉంది కనుక వాటిని శుద్ధి చేయాలి. ఆరు నెలల్లో గ్రామపంచాయితీలకు రూపాయి రాలేదు. మహిళ ప్రాంగణం, వృద్దాశ్రమం, వర్కింగ్ ఉమెన్ హాస్టల్ వాడుకలోకి తీసుకురావాలి. సఖి సెంటర్ సిబ్బందికి 7నెలలుగా వేతనాలు రాలేదు' అని హరీష్ రావు పేర్కొన్నారు.

# స్పీకర్‌తో విపక్ష నేత రాహుల్ భేటీ

**-ఎమర్జెన్సీ ప్రస్తావనపై అభ్యంతరం**
**-స్పీకర్‌కు లేఖ రాసిన కాంగ్రెస్ పార్టీ**



తరంగాలు-న్యూఢిల్లీ,

లోక్‌సభ స్పీకర్‌గా బుధవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎమర్జెన్సీ పై ఓం బిర్లా చదివిన తీర్మానం లోక్‌సభలో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే లోక్‌సభ లో విపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం స్పీకర్ వద్ద ఈ వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. మరోవైపు.. సభాపతి నుంచి ఇలాంటి రాజకీయ ప్రస్తావన రావడం పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ జరగలేదని కాంగ్రెస్ పేర్కొంది. విపక్ష నేతగా గుర్తింపు పొందిన అనంతరం రాహుల్ గాంధీ 'ఇండియా' కూటమి నేతలతో కలిసి తొలిసారి స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంటు పనితీరు గురించి చాలా అంశాలు చర్చకు వచ్చాయి. స్పీకర్ 'ఎమర్జెన్సీ ప్రస్తావన తీసుకురావడాన్ని రాహుల్ లేవనెత్తారు. ఇది రాజకీయపరమైన అంశమని, దీనిని నివారించి ఉండొచ్చని చెప్పారని కేసీ వేణుగోపాల్ తెలిపారు. మరోవైపు.. ఆయన కూడా స్పీకర్‌కు ఈ వ్యవహారంపై ఓ లేఖ రాశారు. పార్లమెంట్ విశ్వసనీయతపై ప్రభావం చూపుతోన్న ఓ తీవ్రమైన అంశం నేపథ్యంలో ఈ లేఖ రాస్తున్నాను. 50 ఏళ్ల క్రితం నాటి ఎమర్జెన్సీని మీరు ప్రస్తావించడం దిగ్భ్రాంతికరం.

# ఉపాధి హామీ కూలీలకు వేతనాలను వెంటనే చెల్లించాలి




**-జీవితం గడవటం చాలా కష్టంగా ఉంది**

**తరంగాలు ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కూలీలకు వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం వ్యవసాయంమే జీవనాధారంగా జీవితాన్ని గడుపుతున్న గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు .ఈ నవీన కాలంలో వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా యంత్రాలు ఉపయోగించి పనులు చేస్తూన్నారు. ఒకప్పుడు వ్యవసాయ పనులైన దుక్కిదున్నటానికి, నారుమళ్లు సిద్ధం చేయడానికి, వరి ఛెండ్లలో మరియు మెట్టపంటలకు (చెల్కపంటలలో)కలుపు తీతకు, పంటల కోతలకు, పంటలను నూర్పిడి చేయడానికి, తదితర పనులకు పశువుల సహాయంతో నాగల్లు, చదును చేయడానికి గొర్రుల నాగల్లు,చేనుల్లో కలుపు మొక్కల నివారణకు దుమ్ము గుంటకలు తోలడానికి, తదితర పనులకు మనుషులను (కూలీలును) ఉపయోగించే వారు కానీ మారిన పరిస్థితుల్లో వ్యవసాయానికి యంత్రాల వాడంకం పేరిగీ మనుషుల వాడకాన్ని తగ్గించడంతో వ్యవసాయరంగం నుంచి కూలీలను నెట్టి వేయబడిన పరిస్థితుల్లో కూలీలకు జీవనానికి అవరోధం ఏర్పడింది. కూలీల జీవనానికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో 2005 లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టి ఎందరికో జీవనానికి ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారు ఆర్థికంగా అభివృద్ధిలో రావడానికి ఉపాధి హామీ పథకం ఉపయోగపడుతుంది. కానీ గతంలో వారంవారం ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు వేతన చెల్లింపులు జరుగుతుండెవి. కానీ ప్రభుత్వం క్రమక్రమంగా వేతనాల చెల్లింపుల్లో ఆలస్యం చేస్తుండటంతో కూలీల జీవనానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి . ఇలా ఆలస్యంగా వేతనాల చెల్లింపుల వలన కూలీలకు ఆర్థిక ఇక్కట్లు ఎక్కువై ఉపాధి హామీ పనులకు రావడానికి సుముఖత వ్యక్తం చేయడంలేదు. ప్రభుత్వం, అధికారులు వత్తిడి వలన ఉపాధి హామీలో కిందిస్థాయిలో పనులు చేస్తున్న ఉద్యోగులు కూలీలను పనులకు రావాలని బలవంతంగా తీసుకుని వచ్చి పనులు చెపిస్తున్న సందర్భాలున్నాయి. అలా వారిని కూలీ డబ్బులు ఇవ్వాలని నిలదీస్తుండటంతో ఏమీ చేయలేక మానసికంగా కృంగిపోతున్నారు. కూలీలకు సరైన సమయంలో వేతనాలు రాకపోవడంతో వారు ఇల్లు గడవడం చాలా కష్టంగా ఉంది అంటున్న ఉపాధి హామీ కూలీలు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు స్పందించి కూలీలకు రావాల్సిన వేతనాలను వారంవారం వెంటవెంటనే చెల్లించాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.



**కోస్న మల్లమ్మ ఉపాధి హామీ కూలీ**

కోస్న మల్లమ్మ తిమ్మాపూరం - ఉపాధి హామీ పని చేసిన వారంలో కూలీ చెల్లించాలి. గతంలో వారం వారం కూలీ డబ్బులు ఫోస్టు మాస్టర్ మా ఊరికి వచ్చి ఇచ్చేవారు. ఇప్పుడు మేము ఫోస్టు ఆఫీసుకు వెళ్ళిన కూడా మీ డబ్బులు పడలేదు అంటున్నారు. మా కుటుంబం గడవటానికి చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాము. గతంలో మాదిరిగానే ఏ వారం డబ్బులు ఆ వారమే వచ్చేలా చేయాలని కోరుతున్నాను.



**కుర్రాముల మంజుల ఉపాధి హామీ కూలీ**

కుర్రాముల మంజుల ఆత్మకూరు(ఎం) : ఉపాధి హామీ పనిలో భాగమైన గ్రామ నర్సరీలో వనసేవకురాలుగా పనిచేస్తున్న డబ్బులు రాక 2నెలలు అవుతుంది. కుటుంబం గడవటానికి చాలా ఇబ్బందికరంగా ఉంది.పనిచేసిన వారంలో డబ్బులు ఇవ్వాలి. రైతుల వద్ద పనికి వెళ్ళితే పని ముగియగానే డబ్బులు ఇస్తారు. కానీ ఈ ఉపాధి హామీ పనిలో కనీసం వారం తర్వత కూడా డబ్బులు పడటం లేదు. ప్రభుత్వం అధికారులు ఏ వారం కూలీ ఆ వారం వచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను అని అన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించాలి

**-వేముల నాగరాజు ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు**

**తరంగాలుప్రతినిధి/భువనగిరి నియోజకవర్గం**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ,చేయాలన్నారు,ఒక పాఠశాలలో ఒక రేటుగా అంగట్లో సరుకులుగా ఏ స్కూలుకు తోసిన ఫీజు ఆ స్కూలు తీసుకోవడం జరుగుతోంది అన్నారు. వెంటనే ప్రభుత్వం ఫీజు నియంత్రణ చేసి పేద మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులని ఆదుకోవాలని అన్నారు.మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో



పేరెంట్స్ మీటింగ్లో ద్వారా ఫీజు నిర్ణయాలు చేయాలన్నారు.పాఠశాల యజమాన్యం,వాళు ్ళఇష్టానుసారమైన ఫీజులు నిర్వహించడం తల్లిదండ్రులు కట్టడం కాకుండా పేరెంట్స్ మీటింగ్లో వారు కట్టే స్తోమత తగిన ఫీజులు నిర్ణయంచేయాలన్నారు అదేవిధంగామండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో వేలకు వేలు గా పుస్తకాల పేరుతో స్టేషనరీ వ్యాపారంనడిపిస్తున్నారన్నారు ప్రభుత్వ మాత్రం చోద్యం చూస్తోంది అని వారు విమర్శించారు మండల విద్యాధికారి వెంటనే అన్ని పాఠశాలలు తనిఖీ నిర్వహించి పుస్తకాల అమ్ముతున్న పాఠశాలను సీజ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్ ఏసోఫ్ ఫర్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**తరంగాలు ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చౌళ్లరామారం గ్రామంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం మరియు స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ నిధుల నుండి కల్వర్టు మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , అడ్డ గూడూరు జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య , ఎంపీపీ దర్శనాల అంజయ్య , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు

## ఇటివల మృతి చెందిన గొల్లెన నర్సమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించిన గౌట్ ఫౌండేషన్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ**
గౌట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటి లక్ష్మణ్ ఇటీవల మరణించిన గొల్లెన నర్సమ్మ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఇందులో పాల్గొన్న మిత్రులు సున్నం బట్టి రాజు, గొల్లెన నర్సింలు, గొల్లెన బిక్షపతి, వరిమడ్ల కనకయ్య,జూపల్లి రాములు, పాండవుల బిక్షపతి, కనకయ్య, గౌట్ ప్రశాంత్, గౌట్ కృష్ణ, కోయ బాలరాజు, గొల్లెన ప్రశాంత్ గౌటే,అరుణ్ గౌటే, భాస్కర్, దోమల ఆంజనేయులు, దార్ల నరేష్ గౌట్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

**-సిపిఎం డిమాండ్**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రం నుండి తొర్రూర్ డబుల్ రోడ్డు వెడల్పులో భాగంగా అంబేద్కర్ విగ్రహం నుండి పవిత్రాత్మ పాఠశాల వరకు ఏర్పాటుచేసిన డివైడర్ కు ఎలాంటి హెచ్చరికల బోర్డులు,స్పీడ్,బ్రేకర్స్,లేకపోవడంతోప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే హెచ్చరిక బోర్డులు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పవిత్రాత్మ పాఠశాల ఆవరణలో నిరసన కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ వలిగొండ నుండి తిరుమలగిరి వరకు నిర్మించిన డబల్ రోడ్డు నిర్మాణం లో భాగంగా వలిగొండ అంబేద్కర్ విగ్రహం నుండి పవిత్రాత్మ పాఠశాల వరకు ఏర్పాటు చేసిన డివైడర్ ముగింపులో ఎలాంటి హెచ్చరికల బోర్డు మరియు స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇటీవల ఒక టాటా ఏసీ బండి డివైడర్ పైకి ఎక్కిన పరిస్థితి ఉందన్నారు పాఠశాల ఉండటంతోవిద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి వెళ్తుంటారని స్పీడ్ గా వచ్చే వాహనాల వల్ల ప్రమాదం ఉందని వెంటనే రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్,మరియు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి డివైడర్ ముగింపులో హెచ్చరిక బోర్డును మరియు పవిత్రాత్మ పాఠశాల ఆవరణలో స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,మెరుగు వెంకటేశం,మండల నాయకులు రాధారపు మల్లేశం,కొండూరు సత్తయ్య,రంగారెడ్డి, సలిగంజి మురళీ కృష్ణ,నర్సింహ,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## లైట్ వెయిట్ ఇటుకల తయారీ కంపెనీని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో జేపీఆర్ లైట్ వెయిట్ ఇటుకల తయారీ కంపెనీనీ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం రోజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ యజమానులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఘన స్వాగతం పలికారు.కంపెనీని ప్రారంభించిన తర్వాత కంపెనీలో ఇటుకల తయారీ విధానాన్ని పరిశీలించారు.

## విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్లను తొలగిస్తున్న వారిపై తేనెటీగలు దాడి




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ పరిధిలో గురువారం రోజు విద్యుత్ శాఖ వారు మంగళగడ్డ ప్రాంతంలో విద్యుత్ వైర్లకు తాకుతూ అడ్డున్న చెట్లను తొలగించే కార్యక్రమంలో తేనెటీగలు దాడి చేయడంతో ఇద్దరికీ గాయాలు.గాయపడిన వారిని 108 లో మోత్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కరెంటు డిపార్ట్మెంట్లో పనిచేసే వ్యక్తి మధుకి, పొలం చూడటానికి వెళ్తున్న బుంగపట్ల శ్రీహరి మీద కూడా దాడి చేయండంతో తీవ్ర అస్వస్థతకు గురైనందున అతన్ని కూడా 108 వాహనంలో మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు

## బూరుగు మధుసూదన్ రెడ్డి తండ్రి దశదినకర్మకు హాజరైన ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బూరుగు మధుసూదన్ రెడ్డి తండ్రి బూరుగు పెంటల్ రెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్రెడ్డి. వీరితోపాటు కల్లూరి రామచంద్రారెడ్డి, తుర్కపల్లి మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, సెక్రటరీ జనరల్ షాగర్ల పరమేష్ యాదవ్, దత్తాయపల్లి ఎంపిటిసి గిద్దె కరుణాకర్, మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్, మాజీ ఎంపిటిసిలు కొండం రఘు రాములు గౌడ్, బద్దు నాయక్, రాజయ్య యాదవ్, భాస్కర్ నాయక్, మాజీ సర్పంచులు బిచ్చు నాయక్ , రసాల ఐలేష్ యాదవ్, గుండా ప్రభాకర్, జిట్టా రాజు యాదవ్ ,గిద్దె సుధాకర్, ఎద్దు నర్సింలు, బచ్చుల కిషన్ రావు, గుండా సత్తయ్య, రాజేష్ నాయక్, కల్లూరి ప్రభాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాటిమట్లలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్



**తరంగాలు ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , అడ్డ గూడూరు జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య , అడ్డగూడూర్ ఎంపీపీ దర్శనాల అంజయ్య , మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాకూబ్ రెడ్డి , మోత్కూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నిబోయిన రమేష్ , అడ్డ గూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## మోటాకొండూర్ మండలంలోని నర్సరీలనీ పరిశీలించిన డిఆర్డీఓ కృష్ణన్





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలంలోని కాటేపల్లి, నాంచారిపేట, ముత్తిరెడ్డిగూడెం, కొండాపురం, మోటాకొండూర్ గ్రామలలోని నర్సరీలను గురువారం రోజు పరిశీలించిన గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి(డిఆర్డీఓ)ఎన్ కృష్ణన్ నర్సరీల పెంపకం సరిగా లేదని సిబ్బందిని మందలించారు. నర్సరీలలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని అన్నారు.పలు సూచనలు చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల కోసం ఐకేపీ ద్వారా స్కూల్ యూనిఫామ్ కుట్టుటకు ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించారు. వీరివెంటా స్థానిక ఎంపీడీఓ మేడి ఇందిర, ఎపీఓ అరుణ కుమారి,ఈసీ గోవర్ధన్, టీఏ ఏడవెల్లి స్వామి,ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఫ్ఏలు ఉన్నారు.

# తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి వికలాంగుల ఆత్మ బంధువు

**-జిల్లా కాంగ్రెసు పార్టీవికలాంగుల విభాగం**



**తరంగాలు ఆలేరు ఆర్సీ :** వికలాంగులకు ఉన్నత విద్యలో 5% రిజర్వేషన్ మరియు 5ఏండ్ల సడలింపు ఇస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ యాక్ట్ నెంబర్: 49 /2016 నీ అనుసరిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయం, ఈ ఉత్తర్వులు వలన ప్రభుత్వ , ప్రభుత్వ అనుబంధ ఉన్నత విద్యా సంస్థలలో 5%తగ్గకుండా సీట్లు కేటాయించాలి అని నిర్ణయం తీసుకున్న సిఎం అనుముల రేవంత్ రెడ్డికి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం తరుపున ధన్యవాదాలు తెలిపారు. గత 10 ఏండ్లుగా కేసీఆర్ పాలనలో మేము ఎన్ని పోరాటాలు చేసిన,ఉద్యమాలు చేసిన ఇవ్వని ఉత్తర్వులు ఒక్కొక్కటిగా కాంగ్రెస్ పార్టీ అధికారములోకి రాగానే అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వికలాంగులకి దేవుడిచ్చిన ఆత్మ బంధువు. ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగులు కేతావత్ మురళి నాయక్, భువనగిరి నర్సింగా రావు , మహ్మద్ అన్వార్, కారింగుల యాదగిరి, జలపు సిద్ధారెడ్డి, పి బాలరాజ్, బండి కృష్ణ, సిహెచ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**-టీజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకి అక్రిడేషన్ కార్డ్ తో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు . యాదాద్రి జిల్లాలోని జర్నలిస్టులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ , నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం , శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న సహకరించాలని టీ జే యూ తరుపున విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ నేత, టీ జే యూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు , టీ జే యూ మండల గౌరవ అధ్యక్షుడు జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి , టీ జే యూ జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టిపర్తి శ్రీనివాస్ , షేక్ అజీజ్ , టీ జే యూ మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# పీఎస్ఆర్ పాఠశాల యూనిఫార్మ్స్ సీజ్

**-నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.**

**-విద్యార్థి సంఘాల హెచ్చరిక**





**తరంగాలు న్యూస్/తొర్రూర్** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని పాలకేంద్రం శివారులో ఉన్నటువంటి పీఎస్ఆర్ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల యూనిఫార్మ్స్ అమ్ముతున్నారన్న సమాచారం తెలియడంతో అధికారులను సంప్రదించగా మండల విద్యా కార్యాలయంలో పనిచేసే సిఆర్పి మల్లేశం పాఠశాలకు చేరుకుని అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న స్కూల్ యూనిఫాం ను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు డివైఎఫ్ఐ నజీర్, సి వై ఎస్ ఎస్ నాయకులు సురేష్ బాబు, ఏ ఐ ఎఫ్ డి ఎస్ నాయకులు అరుణ్ కుమార్ ను మాట్లాడుతూ మండల విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాల యూనిఫాంలో దందాను అరికట్టాలని, ప్రైవేట్ పాఠశాలను సందర్శించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీజ్ చేసిన బట్టలను అధికారులు స్వాధీనం చేసుకోవాలని అన్నారు. పి ఎస్ ఆర్ పాఠశాల గుర్తింపు ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## మాజీ సీఎంని కలిసిన జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షుడు కుతాడి సురేష్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని మర్యాద పూర్వకంగా గురువారం రోజున కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్.

## ఇక తెలంగాణ ఆర్టీసీలో డిజిటల్ పేమెంట్స్



**తరంగాలు /హైదరాబాద్** ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి చిల్లర భాదలు అంత ఇంత కాదు. నిత్యం సిబ్బందితో వాగ్వాదాలు జరుగుతూనే ఉంటాయి. ఇప్పుడు అలాంటి వాటికి అవకాశం లేకుండా చేస్తోంది తెలంగాణ ఆర్టీసీ. హైదరాబాద్ బండ్లగూడ డిపోలో 70బస్సుల్లో చేపట్టిన డిజిటల్ పేమెంట్స్ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం అవడంతో తొలుత గ్రేటర్ పరిధిలోని 2900బస్సుల్లో, దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని చూస్తుంది. దీంతో ప్రయాణికులు యూపీఐ, డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా బస్సు టికెట్లు తీసుకుని ప్రయాణం చేయవచ్చు.

## మెగా టెక్స్టైల్ పార్క్ను సందర్శించనున్న సీఎం

**-ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**





**తరంగాలు సంగెం** పరకాల నియోజకవర్గంలోని గీసుకొండ, సంగెం మండలాల పరిధిలో ఉన్న టెక్స్ టైల్ పార్కును మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును సందర్శిస్తారని, పార్క్లో ఏర్పాటైన పరిశ్రమలు, మౌలికవసతుల కల్పనపై టీఎస్ఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రోజున సీఎం రేవంత్రెడ్డి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును సందర్శించనున్న నేపథ్యంలో గురువారం గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును గురువారం అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు పరిశ్రమలు, పార్క్కు కేటాయించిన భూముల వివరాలతో కూడిన మ్యాప్తో పాటు హెలిప్యాడ్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టెక్స్టైల్ పార్క్ సంఘర్షణకు శుక్రవారం వస్తున్న సందర్భంగా టీఎస్ఐఐసీ అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

# జిల్లా లో ఉపాముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రుల ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు






**–జిల్లా లో తాగునీరు, రహదారులకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన**
**–ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మరియు మంత్రులు**

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**

గురువారం కొత్తగూడెం పట్టణంలో తాగునీరు మరియు రహదారులకు సంబంధించి సుమారు 130 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు వ్యవసాయ, మార్కెటింగ్, కార్పొరేషన్, జౌళీ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఉపముఖ్యమంత్రి పట్టి విక్రమార్క మరియు మాట్లాడుతూ ఎన్ని రకాల ఆటంకాలు ఉన్న.. రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేసి చూపిస్తామని, ఆగస్టు కాదు అంతకన్నా ముందే చేసి చూపిస్తాం, ఈ కార్యక్రమాన్ని ఎవరు ఆపలేరని ఆయన అన్నారు. ఇక రైతు భరోసా విషయానికొస్తే ఎవరికి ఇవ్వాలి, ఎలా పంపిణీ చేయాలి అన్నది ప్రజల నుంచి అభిప్రాయం సేకరించి, విధి విధానాలు రూపొందించి, అసెంబ్లీలో చర్చకు పెట్టి చట్టం చేసి కచ్చితంగా రైతు భరోసా ఈ రాష్ట్ర రైతులకు అందజేస్తామన్నారు. ప్రజల సొమ్ము నిరుపయోగం కాకుండా, ప్రజల డబ్బుకు జవాబుదారీగా ఉంటామన్నారు. గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన నాయకులు ఖజానాను దోపిడీ చేశారు, ఎవరికి పడితే వారికి పంచారు.. 7 లక్షల కోట్ల అప్పు చేసి పారిపోయారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మాత్రం రూపాయి రూపాయి పోగు చేసి అర్థవంతంగా ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తుందన్నారు. సంపదను సృష్టిస్తాం.. ఆ సంపదను రాష్ట్ర ప్రజలకు పంచుతామని ధీమా వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పేరుతో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి గత పది ఏళ్ళు పాలించిన వారు 42 వేల కోట్లు అప్పు తెచ్చారు, అయినా ఇంటింటికి తాగునీరు రాని దుస్థితి నెలకొందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. కొత్తగూడెం పట్టణంలో తాగునీటి సరఫరాకు సుమారు 130 కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం వచ్చిందని, నల్గొండ జిల్లాలోని ఆలేరు నియోజకవర్గానికి 150 కోట్లతో తాగునీరు అందించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. కొత్తగూడెం, పాల్వంచ రెండు పట్టణాలను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు అవకాశం ఉంటే తప్పకుండా మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం పట్టణానికి ఒకటే దారి ఉంది.. ట్రాఫిక్ జామ్ అయితే ఇబ్బందులు ఏర్పడతాయి... ఈ సమస్య పరిష్కారానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి గాను స్థల సేకరణ కూడా పూర్తయిందని తెలిపారు. ఆర్ఓబి నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధులు మంజూరు చేశారని, రాష్ట్రవ్యాప్తంగా ఆర్వో బీల నిర్మాణానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. కావలసినంత స్థలం, నీరు, బొగ్గు అందుబాటులో ఉన్నందున రామగుండంలో సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం, త్వరలోనే శుభవార్త వింటారని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్తగూడెంలో ఐటీ హబ్ నిర్మాణానికి కావలసిన స్థలం ఏర్పాటు చేసేందుకు సింగరేణి యాజమాన్యంతో చర్చిస్తానని, టైర్ టు సిటీ,



పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం అభివృద్ధికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడి ఐటి హబ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి 9000 కోట్లు ఖర్చు చేసి ఒక ఎకరాకు కూడా నీరు ఇవ్వలేకపోయారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల వివరాలన్నిటిని తెప్పించుకున్నాం, ఆరు నెలల్లో పూర్తి చేయగలిగేవి ఏంటి, ఏడాదిలో, మూడు సంవత్సరాల కాలంలో, ఐదు సంవత్సరాల కాలంలో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉన్న అన్ని ప్రాజెక్టులను గుర్తించామని తెలిపారు. వీటినీ ప్రాధాన్యత క్రమం లో పూర్తి చేసి సాగునీరు అందిస్తాం, త్వరలోనే సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటిని పారిస్తామన్నారు. 70 కోట్లతో వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ ను అనుసంధానం చేస్తున్నట్టు వివరించారు.

**–జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి** మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో 124 కోట్లతో చేపట్టిన ప్రతి ఇంటికి మంచినీరు అందించే పథకం రానున్న ఐదు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా డి ఎం ఎఫ్ టి నాలుగు కోట్ల నిధులతో పట్టణంలోని డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 148 కోట్లతో 12 ఆర్ఓబి లు హేతుబంధు క్రింద మంజూరు అయినవని వాటిల్లో కొత్తగూడెం ఆర్ఓబి కూడా ఉందని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. కొత్తగూడెం ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు పడటం తెలుసుకొని ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఎయిర్ కండిషన్స్ ఏర్పాటు చేశామన్నారు. నా దృష్టికి వచ్చిన జిల్లా సమస్యలు అన్నింటిని జిల్లా ఇన్చార్జి మంత్రిగా పరిష్కరించడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటానని మంత్రి తెలిపారు.

**–అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి** మాట్లాడుతూ గతంలో కొత్తగూడెం పట్టణంలో తాగునీటి సమస్య ఉండేదని, గత ప్రభుత్వం తాగునీటి సమస్యకు పరిష్కారం చూపలేదన్నారు. ఈనాడు పేదల ప్రభుత్వం పట్టణంలోని మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడం జరిగిందన్నారు. సుమారు 125 కోట్ల రూపాయలతో కొత్తగూడెం మున్సిపాలిటీలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారి చేతుల మీదుగా మంచినీటి పథకానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో ఇంకా కొన్ని మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని, అన్ని వర్గాల వారికి ప్రాతినిధ్యం వహిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేశామన్నారు. ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో సుమారు 35000 కోట్లతో రైతు రుణమాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలిపారు. గోదావరి నీటితో ఉమ్మడి ఖమ్మం జిల్లా మరియు నల్లగొండ జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు లిఫ్టు ఏర్పాటు చేస్తే ప్రభుత్వం రాజకీయ ధన లబ్ధి కోసం దొరికిన కాడికి అప్పులు చేసి కనీసం ఒక ఎకరానికి కూడా సాగునీరు అందించలేదని తెలిపారు. పేదోడి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈరోజు సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ట్రైల్ రన్ ద్వారా గోదావరి నీటిని ఎత్తిపోసాం అని, రైతులను రాజులను చేస్తామన్న ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నింటిని తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి తెలిపారు.

**అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు** మాట్లాడుతూ ఆర్థికపరమైన ఇబ్బందుల వలన అనేక విభజన సమస్యలు ఉన్న కేంద్ర ప్రభుత్వం నుంచి విజయవాడ హైదరాబాద్ ఆరు లైన్ల రోడ్డు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు తీసుకువచ్చారని, అదేవిధంగా కొత్తగూడెం వయా తొర్రూర్ ఇల్లందు మీదుగా వలిగొండ కు జాతీయ రహదారి మంజూరు అయిందని, సగం టెండర్లు పూర్తి అయినవి మిగతావి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ జిల్లా వాసిగా కొత్తగూడెం లో నీకు అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయడానికి గాను ఆ సీతారామస్వామి వారి ఆశీస్సులతో ఈరోజు సీతారామ ఎత్తిపోతల పథకం లో భాగంగా ట్రయిల్ రన్ ద్వారా పంప్ హౌస్ నుంచి గోదావరి జలాలను ఎత్తిపోసేందుకు అంకురార్పణ జరిగిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి చొరవతో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ సీతారామ ప్రాజెక్టు పనులను ముందు సాగించడానికి నిధులు సమకూరుస్తామని వారు హామీ ఇచ్చారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో మిగిలిన సెకండ్ ఫేస్ మరియు థర్డ్ ఫేస్ పనులను కూడా ఈ సంవత్సరం లో పూర్తిచేసి ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా గోదావరి జలాలను ఉపముఖ్యమంత్రి నియోజకవర్గానికి తరలిస్తామన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రానున్న రోజుల్లో జాతీయ రహదారులు తోపాటు జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా రైతులు, ప్రజా ప్రతినిధులు, మరియు ప్రజల నుండి అభిప్రాయ సేకరణ తీసుకొని విధివిధానాలు రూపొందించే పని ఉప సంఘం ఇప్పటికే మొదలు పెట్టిందని, త్వరలో రైతు భరోసా పై పూర్తిస్థాయి విధివిధానాలు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం జిల్లా అని పామాయిల్ సాగుకు కేంద్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.

**–అనంతరం సభాధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు** మాట్లాడుతూ జిల్లా తాగునీటి సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయడం మరియు శంకుస్థాపన చేయడానికి ఉపముఖ్యమంత్రి మరియు మంత్రులు జిల్లాకు విచ్చేయడం సంతోషకరంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంఎల్సి తీన్మార్ మల్లన్న, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, మాజీ ఎంఎల్సి బాలసాని లక్ష్మీ నారాయణ, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మున్సిపల్ కమీషనర్ శేషాంజన్ స్వామి, ఇంజనీర్లు రవికుమార్, రాము, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మిత్రపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో నూతనంగా

### ఎన్నికైన టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) రాష్ట్ర నాయకులకు సన్మానం.



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

టి యు డబ్ల్యూ జే (ఐ జే యు)రాష్ట్ర నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా గాడిపెల్లి మదు,కార్యవర్గ సభ్యులుగా కంకాణాల సంతోష్,పెండెం వేణుమాధవ్ రావులకు చోటు దక్కిన సందర్భంగా టి యు డబ్ల్యూ జే (ఐ జే యు)వరంగల్,హన్మకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రకమిటీలో మన జిల్లానుండి ప్రాతినిద్యం దక్కటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. యూనియన్ పటిష్టతకు కృషిచేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపట్ల ఎప్పటికప్పుడు స్పందించాలని, జర్నలిస్టులకు అందుబాటులో ఉండాలని అభిలషించారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు,ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు పీవీ మదన్ మోహన్,గడ్డం కేశవ మూర్తి, ఐ జే యు జాతీయ కౌన్సిల్ సభ్యులు సంగోజు రవి,కొండం రవీందర్ రెడ్డి,నార్లగిరి యాదగిరి,హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్,వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ రాంచందర్,ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గ ప్రసాద్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు,ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య,యూనియన్ నాయకులు సాయిరామ్,కే.దుర్గ ప్రసాద్,అల్లం రాజేశ్ వర్మ, పొడిచెట్టి విష్ణువర్ధన్,నయీంపాషా,మంచాల రాజు,కందుకూరి సంజీవ్, వలిశెట్టి సుధాకర్,సీనియర్ జర్నలిస్టులు ఉస్మాన్,రంగరాజు దామోదర్, కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ కార్యదర్శి జన్మదిన వేడుకలు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య జన్మదిన వేడుకలను గురువారం ప్రెస్ క్లబ్లో ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ లో జరిగిన జన్మదిన వేడుకలలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై సదయ్యకు శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్,వరంగల్ అధ్యక్ష కార్యదర్శులు రామచందర్,మట్ట దుర్గాప్రసాద్ ,ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి ,ఐ జే యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడి పెల్లి మధు,ఈ సి మెంబర్లు కంకణాల సంతోష్ ,వేణుమాధవ్ ,నేతలు రవి ,సాయిరాం ,దుర్గ ప్రసాద్, విష్ణువర్ధన్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 నేతలు బిఆర్ లెనిన్, మస్కాపురి సుధాకర్, అనిల్, బుడిగ శీను, అమర్,టీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, సీనియర్ జర్నలిస్టులు కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు పై చొరువ చూపండి

**–కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి మంద సంపత్**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్తంగా,అన్ని జిల్లా కేంద్రాలలో గత రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్రూంలు కట్టించి లక్షలాదిమంది పేదలకు అందులో దళితులకు ముఖ్యంగా కొడుకు, కోడలు ,వస్తే ఎలా ఉంటారు అనే లక్ష్యంతో..గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిధిల అవస్థలోకి చేరుతున్నాయి కానీ ఇప్పటికీ ఇల్లు స్థలం లేక ఉన్నగుడిసెలను తొలగించి వారి స్థలంలో నిర్మించిన ఇంటి స్థలాలని ఇవ్వకపోవడం వల్ల వేసుకున్న గుడిసెలు సరి అయిన నిర్మాణం లేక వర్షం కాలంలో ముంపుకు గురవుతూ..పది సంవత్సరాలుగా అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్న ముఖ్యంగా హనుమకొండప్రాంతంలో అంబేద్కర్ డబుల్ బెడ్ శాయంపేట డబుల్ బెడ్ రూమ్ సుమారుగా 3వేల ఇళ్లని ఇప్పటికీ ఇవ్వకపోవడం వల్ల రూమ్ కి రాయిలు కట్టలేక ,కరెంట్ బిల్స్, నిత్యవసర సరుకుల ధరలు పెరగడం వల్ల కరోనా కాలం నుంచి బ్రతుకు భారమై జీవించలేని పరిస్థితులలో అనేక రకాల సమస్యలతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు కావున ఈ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి అర్హులైన దళితులకు పేదలకి నిర్మించిన అంబేద్కర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ లని మంజూరు చేయడం కోసం చర్యలు చేపట్టాలని వెంటనే నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారుని కి ఇండ్ల పంపిణీ చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే వి పి ఎస్)డిమాండ్ చేసింది..

# హెచ్.సీయూ వైస్ చాన్సలర్ ని తొలగించాలి

-నిరసన తెలియజేస్తే విద్యార్థుల జీవితాలనే అంతం చేస్తారా?
-నిరసన తెలిపితే యూనివర్సిటీ నుంచి వెలివేస్తారా?
-మళ్ళీ వెలివేతల పర్వానికి తెర లేపిన యునివర్సిటీ యాజమాన్యం.
-ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు



**తరంగాలు న్యూస్/ మహబూబాబాద్**

బిజేపి కార్యకర్తలగా వ్యవహరిస్తున్న హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ విసి ని తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీసి దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు..మధు మాట్లాడుతూ హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ లో వీసీ గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసనతెలియజేసినందుకుగాను, విద్యార్థుల చేత ఎన్నుకోబడ్డ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ మరియు మాజీ విద్యార్థి సంఘం నాయకులను , ఎస్ ఎఫ్ ఐ నాయకులను మొత్తం ఐదుగురిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టుగా యూనివర్శిటీ యాజమాన్యం నిర్ణయం సిగ్గు చేటని అన్నారు. లిఈ నిరసన తర్వాత విద్యార్థుల పైన పోలీసు కేసులు పెట్టడమే కాకుండా, విద్యార్థులను యూనివర్శిటీ నుంచి వెలివేస్తు సస్పెన్షన్ నిర్ణయం తీసుకుంది అన్నారు.సస్పెన్షన్ కాబడ్డ ఈ ఐదుగురు కూడా చాల నిరుపేద కుటుంబాల నుంచి అట్టడుగు వర్గాల నుంచి వచ్చినవారు అని తెలిపారు.. ఈ సస్పెన్షన్ తో వారి చదువులు, స్కాలర్షిప్లు అన్నీ ప్రశ్నార్ధకంలో పడనున్నాయని అన్నారు.. ఇదే విశ్వవిద్యాలయం లో ఎనిమిదేళ్ళ కిందట ఏ విధంగా రోహిత్ వేములను ఇదే రకంగా వెలివేసి అతని హత్యకు యూనివర్శిటీ యాజమాన్యం కారణం అయిందో మనకు తెలుసు అన్నారు.. యూనివర్శిటీ లో ప్రస్తుత పరిస్థితులు ఇదే విధంగా రావడం యూనివర్శిటీ లో మళ్ళీ పెరుగుతున్న నిరంకుశత్వాన్ని , అణచివేతను ఎలుగెత్తి చాటి చెప్తున్నాయి అన్నారు... ప్రజాస్వామ్యవాదులందరు దీనిని తీవ్రంగా ఖండించి జరగబోయే ఉద్యమానికి మద్దతు తెలపాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతి బసు, బానోత్ సింహద్రి, గుండ్ల రాకేష్,రాజేష్,మహేష్,నవీన్ పాల్గొన్నారు

# ప్రాణం తీసిన ప్రేమ వ్యవహారం

- యువకుడి గొంతుకోసి దారుణ హత్య
- ఒక మైనర్‌లో పాటు మరో ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



**హైదరాబాద్ తరంగాలు**

బేగంపేటలో ఓ యువకుడు అతి దారుణంగా హత్యకు గురయ్యాడు. తన మరదలిని ప్రేమిస్తున్నాడని ద్వేషం పెంచుకున్న యువకుడు తన చిన్ననాటి స్నేహితుడు, మరో ఐదురుగు వ్యక్తులతో కలిసి అతి కిరాతకంగా గొంతు కోసి హత్య చేశాడు. ఈ హత్యలో ఓ మైనర్ కూడా పాల్గొనడం గమనార్హం. ఆరుగురు నిందితులను బేగంపేట పోలీసుల అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు బుధవారం సికింద్రాబాద్ నార్త్‌జోన్ డీసీపీ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ ఏ.అశోక్‌తో కలిసి డీసీపీ ఎస్. రష్మి పెరుమాల్ మీడియాకు వివరాలు వెల్లడించారు. సికింద్రాబాద్ బేగంపేట పాటిగడ్డలో నివాసముండే ఆటోడ్రైవర్ మహ్మద్ ఇజాజ్ అదే ప్రాంతంలో నివాసముండే షేక్ ఉస్మాన్(26) ఇద్దరు చిన్ననాటి స్నేహితులు. కాగా షేక్ ఉస్మాన్, ఇజాజ్ మరదలు గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. గత రెండేండ్లుగా వీరి మధ్య ప్రేమ వ్యవహారం కొనసాగుతున్నది. కాగా ఇద్దరి మధ్య ప్రేమ వ్యవహారం ఇజాజ్‌కు తెలియడంలో ప్రేమ వ్యవహారాన్ని ఇక్కడ తో విరమించుకోవాలని, ఇక నుంచి ఇద్దరి మధ్య ఎలాంటి ఫోన్ సంభా షణలు, ఇతర సమాచారాలు ఉండరాదని హెచ్చరిస్తూ వారి ఇద్దరి ఫోన్ నంబర్లు బ్లాక్ చేయించాడు. ఇదిలా ఉండగా ఇజాజ్ మరదలి తల్లి దండ్రులు ఆమెకు పెండ్లి సంబంధాలు చూస్తున్నట్టు తెలుసుకున్న షేక్ ఉస్మాన్ ఆమె తన నుంచి దూరం అవుతుందని.. ఆమెకు పెండ్లి సంబంధాలు రాకుండా ఉండేందుకు గాను ఆమె పేరు మీద స్నాప్‌చాట్‌లో ఒక ఫేక్ అకౌంట్ క్రియేట్ చేశాడు. అందులో ఇద్దరి మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తున్నట్టు ఫేక్ మెసేజ్‌లు పెట్టడం ప్రారం భించాడు. ఇదిలా ఉండగా మంగళవారం సాయంత్రం 6గంటల సమయంలో షేక్ ఉస్మాన్, అతని తల్లి, సోద రుడు హుస్సేన్ కలిసి ఇజాజ్ ఇంటికివెళ్లి అతని మరదలిని ఉస్మాన్‌కు ఇచ్చి పెండ్లి చేయాలంటూ ఇజాజ్ భార్యతో ఘర్షణకు దిగారు. లేదంటే ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకుంటానని ఉస్మాన్ బెదిరింపులకు పాల్పడ్డాడు.ఇదే విష యాన్ని ఇజాజ్‌కు ఆయన భార్య ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో ఆగ్రహానికి గురైన ఇజాజ్ తన మిత్రులతో కలిసి ఉస్మాన్ సోదరుడు అయిన హుస్సేన్ వద్దకు వెళ్లి అతన్ని బెది రించాడు. ఫేక్ మెసేజ్లుపెట్టి ఆమె పరువు తీయ రాదని, ప్రవర్తన మార్చుకోకుంటే ఉస్మాన్‌ను చంపేస్తానని బెదిరించాడు. అటు తరువాత ఇజాజ్ తన స్నేహితులు అయిన పాడిగడ్డకు చెందిన మెకానిక్ మహ్మద్ ఫెరోజ్, సాహిల్ ఖాన్, స్విగ్గీ డెలివరీబారుగా పనిచేస్తున్న మహ్మద్ ఫజల్, ట్రావెల్స్ ఏజెంట్ ఎండీ. రషీద్, మరో మైనర్‌ను ఉస్మాన్‌ను చంపేందుకు స్కెచ్ వేశాడు.తన ప్లాన్‌లో భాగంగా మంగళవారం రాత్రి 11.40గంటల సమయంలో ఉస్మాన్ కోసం దారిలో మాటు వేశారు. అదే సమయంలో ఉస్మాన్ తన సోదరితో కలిసి బైక్‌పై పాటిగడ్డ ఆటో స్టాండ్ నుంచి వస్తూ గణేష్ మండపం వద్దకు చేరుకోగా అప్పటికే తన స్నేహితులతో అక్కడ మాటు వేసిన ఇజాజ్ ఉస్మాన్ బైక్‌ను అడ్డగించాడు. అతని బైక్ నుంచి దింపి పక్కనే గ్రౌండ్‌లోకి లాక్కెళ్లారు. మిగతా వారు ఉస్మాన్‌ను గట్టిగా పట్టుకోగా మృతుడి సోదరి ఎదుటే కత్తితో ఇజాజ్ అతని గొంతు కోశాడు. ఉస్మాన్‌ను ముఖంపై కత్తితో అనేక సార్లు పొడిచాడు. దీంతో ఉస్మాన్ గొంతు పూర్తిగా తెగిపోయి తల మొండానికి వేళాడుతూ అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. హటాత్పరిణా మాన్ని కళ్లారాచూసిన అతని సోదరి గట్టిగా కేకలు వేయడంలో నిందితులు అక్కడ నుంచి పారిపోయారు. మృతుడి కుటుంబ సభ్యులు, స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్తలానికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి గంటల వ్యవధిలోనే ఆరుగురు నిందితులను అరెస్టు చేసి ఐదుగురిని రిమాండ్ చేయగా, బాలుడిని జువైనైల్ హౌవమ్‌కు తరలించారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి తరంగాలు ..**

అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం ఉదయం ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి, విద్యార్థుల ఏకరూప దుస్తుల పంపిణీ మీద ఇంజనీరింగ్, విద్యా శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 329 పాఠశాలలను ఎంపిక చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కింద మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పనులు ప్రారంభించి ఇప్పటికే పనులు పూర్తి అయిన వాటికి మండలానికి మూడు చొప్పున ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మరికొన్ని పాఠశాలల్లో పనులు కొనసాగుతున్న వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని, ఏ పాటశాల ఏ తేదీన పూర్తి చేసి ఇస్తారో లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని కార్యనిర్వహక ఇంజనీర్లను ఆదేశించారు. పనులు పూర్తి అయిన వాటిని మండల విద్యా అధికారులు పరిశీలించి ప్రధానోపాధ్యాయునీ తో కలిసి పని సంతృప్తికరంగా పూర్తి అయినట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సిదిగా ఆదేశించారు. పనులు పూర్తి అయిన వాటికి అన్ని డాక్యుమెంట్ల తో ఎంబి లు సమర్పించాలని సూచించారు. పనులు ప్రారంభం చెయకముందు, పని పూర్తి అయ్యాక ఉన్న ఫోటోలు విధిగా జత చేయాలని తెలియజేశారు. ఏకరూప దుస్తుల పై సమీక్షిస్తూ విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు ఇచ్చేయాలని, పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య ఇప్పటి వరకు ఏకరూప దుస్తులు ఇచ్చినవి, ఇవ్వకుండా మిగిలి ఉన్న దుస్తుల వివరాలు ఇవ్వాల్సిందిగా జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు.అదనపు కలెక్టర్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పంచాయతి రాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ దేశ్యా నాయక్, పిడి డి ఆర్ డి ఏ, ఉమాదేవి, విద్యాశాఖ నుంచి అధికారులు, డి ఇ లు తదితరులు పాల్గొన్నారు.



**తరంగాలు /ఖమ్మం టౌన్**

ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఐఏఎస్ ని నేడు మర్యాదపూర్వకంగా కలిసిన లిఖమ్మం యన్ఎస్యూఐ నగర అధ్యక్షుడు పేరం యశ్వంత్ వర్ధన్‌బి

# విత్తనాలకు,ఎరువులకు లోటు లేకుండా చూడండి

-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి తరంగాలు**

జిల్లాలో రైతులు సేద్యం చేసేనాటికి విత్తనాలకు, ఎరువులకు లోటు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ తన ఛాంబర్ లో వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.వర్షాలు ప్రారంభమై రైతులు సేద్యం చేసే సమయం ఆసన్నమైంనందున రైతులకు అవసరమైన విత్తనాలు కానీ ఎరువులు కానీ కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి జిల్లాలో సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఎరువులు, విత్తనాల నిలువల గణాంకాలు తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, వ్యవసాయ ఏ.డి లు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన శివాజీ యువజన సంఘం.



**వలిగొండ తరంగాలు**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో శివాజీ యువజన సంఘం సభ్యుడు జోర్క వెంకటేష్ కాలు కొద్ది రోజుల క్రితం తీసివేయడం జరిగింది. కావున వారికి శివాజీ యువజన సంఘం కమిటీ సభ్యులు రూ.52,000/- లను వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అతని తల్లిదండ్రులు శివాజీ యువజన సంఘమునకు కృతజ్ఞతలు తెలిపారు.

# మేయర్ సమీక్షా సమావేశం



**నిజాంపేట్ తరంగాలు**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమీషనర్ రామకృష్ణారావుతో కలిసి మేయర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు పెండింగ్ మరియు అభివృద్ధి పనులపై,అదే విధంగా వర్షా కాలం దృష్ట్యా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగు చర్యలు వంటి కీలక అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ అటెండర్లకు యూనిఫామ్స్ ను మేయర్,కమిషనర్ చేతుల మీదుగా అధికారులతో కలిసి వారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Tharangalu Daily News Paper

# నాణేల పై పుకార్లు నమ్మొద్దు



**తరంగాలు -అశ్వారావుపేట**

రూపాయి నాణేలు పై వస్తున్న పుకార్లు ను నమ్మవద్దని,రూ.10 నాణెం చెల్లదంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు అపోహలు వద్దని యూనియన్ బ్యాంక్ స్థానిక సీనియర్ మేనేజర్ రాజేష్ అన్నారు. గురువారం పలు దుకాణాల యజమానులు, వినియోగదారులకు యూనియన్ బ్యాంక్ అశ్వారావుపేట నందు రూ.10 నాణేలను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో పది రూపాయల నాణెం ఇస్తే తీసుకునేందుకు సామాన్యులు, దుకాణదారులు వెనకాడుతున్నారని కొందరు కావాలని తప్పుడు ప్రచారాలు చేయడం వల్ల ఇటువంటి పరిస్థితి వచ్చిందన్నారు. రూ.10 వినియోగంలో ప్రజలు ఎవరూ ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో పాటు బ్యాంకు అధికారులు ఇప్పటికే అనేకసార్లు స్పష్టమైన వివరణ ఇచ్చారన్నారు. ఈ విషయంలో దుకాణదారులు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది మురళి, నాగబాబు, శ్రీధర్, జనార్ధన్, పలువురు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా, డ్రగ్స్, అసాంఘీక కార్యక్రమాలకు వ్యతిరేకంగా నిలవండి

**-జిల్లా న్యాయసేవాదికార సంస్థ కార్యదర్శి/సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీదేవి**




**యాచారం తరంగాలు**

యాచారం మండలం లోని మేడిపల్లి గ్రామం లో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి / సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీ దేవి ముఖ్య అతిధిదిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా సివిల్ జడ్జి పి.శ్రీ దేవి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది బలవంతం, బెదిరింపు లేదా బలవంతం వంటి మార్గాలను ఉపయోగించి వ్యక్తులను రవాణా చేయడం, రిక్రూట్ చేయడం, బదిలీ చేయడం, ఆశ్రయం కల్పించడం, స్వీకరించడం వంటివి కలిగి ఉంటుంది. ఈ చర్యలు సాధనాల యొక్క అంతిమ ప్రయోజనం ఈ వ్యక్తులను దోపిడీ ప్రయోజనం కోసం ఉపయోగించడం. ఈ వ్యక్తుల దోపిడీ వ్యభిచారం, అవయవ వ్యాపారం, లైంగిక దోపిడీ, బలవంతపు శ్రమ, బానిసత్వం వంటి వివిధ అత్యంత అవమానకరమైన రూపాలను తీసుకుంటుందన్నారు. మానవ అక్రమ రవాణా యొక్క ముప్పు చాలా పెద్దది, అటువంటి నేరాలను నిరోధించడమే కాకుండా సహాయ, పునరావాస ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాల్సిన అవసరం ఉంది. విధానాలు మరింత మెరుగుపరచబడాలి. వివిధ ఏజెన్సీలు, వాటాదారుల ద్వారా తగిన చర్యలు తీసుకోవాలి. మానవ అక్రమ రవాణా నుండి రక్షణ పొందే హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు. దేశంలోని ప్రతి బిడ్డకు, ప్రతి పురుషుడికి, ప్రతి స్త్రీకి గౌరవప్రదమైన జీవితాన్ని అందించడానికి ఈ హక్కును రక్షించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో రైతు చట్టాలు, గృహ హింస చట్టాలు, బాలల చట్టాలు, లీగల్ సర్వీసెస్ చట్టం గురించి చెప్పారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంగన్వాడి సెంటర్లు విజిట్ చేసి మధ్యాహ్న భోజనం, అంగన్వాడీ పిల్లలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే భోజనంలో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదని టీచర్లకు వర్కర్స్ కు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ శివలీల, స్వరూప, మేడిపల్లి ఇనిస్పెక్టర్ కిషన్, ప్యారా లీగల్ వాలంటీర్లు సబితా, శ్యామల, పప్పీ, ఆనంద్, బోడ కృష్ణ, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టి పరిస్థితుల్లోనూ అండర్ పాస్ లకు బదులుగా పిల్లర్ లతో కూడిన ఫ్లై ఓవర్లు మాత్రమే నిర్మించాలి

**-కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి**

**ఎల్బీనగర్ తరంగాలు**

నేషనల్ హైవే అభివృద్ధి పనుల్లో భాగంగా R&B శాఖ వారు ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా అండర్ పాస్ లు నిర్మిస్తున్నారని, భారతీయ జనతా పార్టీ హయత్ నగర్ మరియు మన్సూరాబాద్ కార్పొరేటర్లు కళ్లెం నవ జీవన్ రెడ్డి మరియు కొప్పుల నర్సింహా రెడ్డి బీజేపీ నాయకులతో కలసి పనమ్మ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ R&B శాఖ అధికారులు కనీసం స్థానికంగా ఉండే ప్రజల గురించి ఆలోచించకుండా పనమ్మ మరియు హయత్ నగర్ లో అండర్ పాస్



నిర్మాణం చేపడుతున్నావని. అండర్ పాస్ లు నిర్మించడం వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉండే కమర్షియల్ షాప్స్ వారికి వ్యాపారం తగ్గిపోతుందని వారి జీవన ఆధారమే కోల్పోయే ప్రమాదం ఉందని, అంతేకాకుండా ఆ పరిసర ప్రాంతాల్లో ఉండే ప్రజలకు కూడా U-Turn లా సమస్యలు ఏర్పడతాయని వారు తెలిపారు. గత రెండు రోజుల ముందు భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి అండర్ పాస్ నిర్మాణాలు వెంటనే నిలిపి వేసి పిల్లర్ లతో కూడిన ఫ్లైఓవర్ నిర్మించాలని నిరసన వ్యక్తం చేసినప్పటికీ అండర్ పాస్ నిర్మాణల పనులు కొనసాగడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యొక్క విషయాన్ని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి కూడా తీసుకెళ్లామని ఎట్టి పరిస్థితిలోనూ ప్రజలకు ఇబ్బంది కలిగించే అండర్ పాస్ లా నిర్మాణాలను అడ్డుకుంటామని వారు తెలిపారు ఈ యొక్క కార్యక్రమం లో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , ఎల్. బి. నగర్ కన్వీనర్ కొత్త రవీందర్ , జిల్లా నాయకులు విజయ్ కుమార్ , ప్రభాకర్ , పారంద మహేష్ , ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# పట్టపగలే కొండ బాల బాబురావుని కత్తులతో బెదిరించి బంగారం దోపిడి

**-ఘటనా స్థలాన్ని సందర్శించిన ఎస్సై బి గిరిదర్ రెడ్డి**



**తిరుమలాయపాలెం/ తరంగాలు**

తిరుమలాయపాలెం సర్పంచి కొండబాల వెంకన్న బాబాయ్ అయినటువంటి కొండబాల బాబురావు గురువారం నాడు మధ్యాహ్నం రమణ తండా చెరువు శివారు పక్కనున్న తన పామాయిల్ తోటకు నీళ్లు పెట్టి తిరిగి తన మోటార్ బైకు వద్దకు నడుచుకుంటూ వస్తుండగా అప్పటికే ఆయన కదలికలను గమనిస్తూ చెట్లపొదల మాటున దాగివున్న గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ముఖానికి మాస్కులు, చేతులకు బ్లౌజులు ధరించి కత్తులు, కర్రలు పట్టుకొని ఒక్కసారిగా బాబురావు వద్దకు వచ్చి అతనిని బెదిరించి అతని మెడకున్న రెండు తులాల బంగారు చైను, చేతికున్న ఆరు గ్రాముల ఉంగరాన్ని బలవంతంగా లాక్కున్నారు. అతని జేబులో ఉన్న సెల్ ఫోన్ లాక్కొని దూరంగా చెట్ల పొదల్లోకి విసిరేసినారు. వెంటనే దుండగులు అక్కడి నుండి పారిపోయారు. ఆయన తన సెల్ ఫోన్ ని తీసుకొని జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపాడు. వారు వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. స్థానిక ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి వెంటనే తన సిబ్బందితో సంఘటన స్థలాన్ని సందర్శించి చోరీ జరిగిన విధానాన్ని తెలుసుకొని వివరాలు సేకరించారు. బాధితులు కొండబాల బాబరావు ద్వారా ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతి తొందరలోనే నిందితులను పట్టుకొని చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. మహిళలు, రైతులు, వ్యాపారులు, బంగారు ఆభరణాలు ధరించి ఒంటరిగా జనసంచారం లేని ప్రాంతాలకు వెళ్లకూడదని అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రజలను కోరారు.

# మత్తు పదార్ధాల నిర్మూలన యువత బాధ్యత

**- సీపీ తరుణ్ జోషి ఐపీఎస్**
**-ప్రభుత్వం, పౌరుల సమిష్టి కృషితోనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యం: కలెక్టర్ శశాంక ఐఏఎస్**
**-రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా వాకథాన్**





**ఎల్బీనగర్ తరంగాలు**

అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినం సందర్భంగా మహేశ్వరం జోన్ పరిధిలోని తుక్కుగూడలో రాచకొండ పోలీస్ కమిషనరేట్, మహేశ్వరం డీసీపీ మరియు ప్రత్యేక అవసరాలు గల వ్యక్తులు, సీనియర్ సిటిజన్స్, మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల శాఖ ఆధ్వర్యంలో నిషేధిత మత్తుపదార్థాలు మరియు మానవ అక్రమరవాణా వ్యతిరేక వాకథాన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఐఏఎస్ తో పాటు కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ ఇతర అధికారులు మరియు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ, నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ, యువత మరియు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం య్యొక్క దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతో పాటు కళాశాలల్లో కూడా రాచకొండ కమిషనరేట్ ద్వారా ప్రభుత్వ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతూ సాధారణ ప్రజలు, విద్యార్థులు అందరూ డ్రగ్స్ రహిత సమాజం తమ బాధ్యతగా భావించాలని, తమ పరిసరాల్లో, కాలేజీల్లో, పాఠశాలల్లో మత్తు పదార్థాల వాడకం గురించి పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తుపదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత తమ వంతు భాధ్యత నిర్వహించాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారితో "మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియచేస్తానని, డ్రగ్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామినవుతానని" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎల్బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఏసిపి నరేందర్ గౌడ్ ఇతర అధికారులు మరియు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు - లో ఇస్తున్నట్లు 21వేల రూపాయలు ఇవ్వాలి, పర్మనెంట్ చేయాలి...



**జహీరాబాద్ తరంగాలు**

మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులుకు కనీస వేతనాలు 26వెలకు పెంచాలని, ఆలోపు ఏపీలో ఇస్తున్నట్లుగా 21వేలు అయినా వెంటనే ఇవ్వాలని, పర్మనెంట్ చేయాలని CITU ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈసందర్భగా CITU జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహీపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల చిన్న చూపు చూడటం సరైంది కాదని, తక్షణ మే జీతాలు పెంచాలని, పర్మనెంట్ చేయాలని లేనట్లయితే ఆందోళన ను ఉదృతం చేస్తామని అన్నారు. అనంతరం కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కామయ్య, యశోదమ్మ, మోహన్, సంజీవ్, తదితరులు ఉన్నారు.

# నిలిచిన నీరు..వాహనదారుల అవస్థలు..

**- అర్థాంతరంగా నిలిచిన రోడ్డు నిర్మాణ పనులు..**
**-అధ్వానంగా బేగంపేట ప్రధాన రోడ్డు..**

**తరంగాలు బెజ్జంకి**

మండల కేంద్రం నుండి బేగంపేట వెళ్లే ప్రధాన రోడ్డుపై గుంతలమయమై నీరు నిలిచి అధ్వానంగా మారింది. దీంతో వాహనదారులకు అవస్థలు తప్పడం



లేదు. శాసనసభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. చిన్నపాటి వర్షానికే రోడ్డుపై నీరు నిలిచిపోయింది. వాహనదారులు ప్రమాదపుటంచున ప్రయాణం చేస్తున్నారు. సంబంధిత గుత్తేదారు అర్థాంతరంగా రోడ్డు పనులు నిలిపివేయడంతో వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లాధికారులు చిత్తశుద్ధితో అర్థాంతరంగా నిలిచిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

శుక్రవారం 28, జూన్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

## శ్రీలీల బాలీవుడ్ డెబ్యూ.. డేట్ కూడా ఫిక్స్ చేస్తున్న అమ్మడు.



టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల కెరీర్‌లో మరో బిగ్ స్టెప్ తీసుకోబోతున్నారు. ఇన్నాళ్లు తెలుగుతో పాటు కన్నడ సినిమాలు మాత్రమే చేసిన ఈ బ్యూటీ, ఇప్పుడు ఏకంగా బాలీవుడ్ వైపు అడుగులు వేస్తున్నారు. ఆల్రెడీ ఓ క్రేజీ ప్రాజెక్ట్‌కు ఈ బ్యూటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్న ప్రచారం జరుగుతోంది. సెన్సేషనల్ బ్యూటీ శ్రీలీల కెరీర్‌లో మరో అడుగు ముందుకు వేస్తున్నారు. ఆల్రెడీ ఓ క్రేజీ ప్రాజెక్ట్‌కు ఈ బ్యూటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్న ప్రచారం జరుగుతోంది. సెన్సేషనల్ బ్యూటీ శ్రీలీల కెరీర్‌లో మరో అడుగు ముందుకు వేస్తున్నారు. ప్రజెంట్ వరుసగా సౌత్ బ్యూటీస్‌తోనే సినిమాలు చేస్తున్నారు వరుణ్ ధావన్. సిటాడెల్ వెబ్ సిరీస్‌లో సమంతతో కలిసి నటించారు ప్రజెంట్ సెట్స్ మీద ఉన్న బేబీ జాన్ సినిమాలో కీర్తి సురేష్‌తో జోడి కడుతున్నారు. ఆ తరువాత చేయబోయే సినిమా విషయంలో సౌత్ బ్యూటీకే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ట్రయాంగులర్ లవ్ స్టోరిలో హీరోగా నటిస్తున్నారు వరుణ్. ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్, శ్రీలీల హీరోయిన్‌గా కనిపించబోతున్నారు. జూలైలో ప్రారంభం కానున్న ఈ సినిమాను అక్టోబర్‌లోనే రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. దీంతో త్వరలోనే శ్రీలీల బాలీవుడ్ డెబ్యూ ఉండబోతుందన్న న్యూస్ ట్రెండ్ అవుతోంది.

## విజయ్ సరసన జాన్వీకపూర్

### కోలీవుడ్‌లో జోరుగా ప్రచారం

అగ్రనటుడు విజయ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ నటించనుందనే వార్త కోలీవుడ్‌లో హల్చల్ చేస్తుంది. ప్రస్తుతం విజయ్ 'ది గోట్' చిత్రంలో నటించారు. ఆ తర్వాత హెచ్. వినోద్ దర్శకత్వంలో విజయ్ తన 69 వ చిత్రంలో నటించనున్నారు. ఇందులో పలువురు హీరోయిన్ల పేర్లను పరిశీలించినప్పటికీ చివరకు జాన్వీ కపూర్‌ను ఎంపిక చేసినట్టు వార్తలు వస్తున్నాయి. ఇటీవలకాలంలో జాన్వీ కపూర్ ఎక్కువగా ముంబై టు చెన్నై మధ్య చక్కర్లు కొడుతున్నారు. చెన్నైతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోని పుణ్యస్థలాలను సందర్శిస్తోంది. అయితే, తన తల్లి శ్రీదేవి నిలదొక్కుకున్న తమిళంలో తాను ఎంట్రీ ఇచ్చేందుకు ఆమె ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో తన కుమార్తె కోర్కెను తీర్చేందుకు ఆమె తండ్రి, బాలీవుడ్ నిర్మాత బోనీ కపూర్ ముందుకు వచ్చారు. విజయ్ 69వ చిత్రంలో కుమార్తెకు అవకాశం ఇప్పించేందుకు తన వంతు ప్రయత్నాలు మొదలుపెట్టారు. దీనికి కారణం లేకపోలేదు. హెచ్. వినోద్ (ఊ ÷ఎతినినీట) దర్శకత్వంలో అజిత్ హీరోగా నటించిన 'వలిమై', 'తుణివు' చిత్రాలను బోనీ కపూర్ నిర్మించారు. దీంతో దర్శకుడు హెచ్. వినోద్ - బోనీ కపూర్ మధ్య మంచి సత్సంబంధాలు ఉండటంతో విజయ్ చిత్రంలో జాన్వీ కపూర్‌ను హీరోయిన్‌గా నటింపజేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని టాక్ వినిపిస్తుంది. మరో వైపు జాన్వీ కపూర్ ఇప్పటికే సౌత్‌లో తన సత్తా చాటేందుకు సిద్ధమైంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'దేవర సినిమాలోనూ.. అలాగే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఖీఅ16 చిత్రంలోనూ ఆమె అవకాశం సొంతం చేసుకుంది. 'దేవర' చిత్రం రెండు పార్ట్‌లుగా రానుంది కాబట్టి.. జాన్వీలో సౌత్‌లో మూడు సినిమాలు చేస్తున్నట్లుగా చెప్పుకోవచ్చు. ఇప్పుడు విజయ్ సినిమాలో కూడా ఆమెకు అవకాశం వచ్చినట్లుగానే టాక్ వినబడుతోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## అవును మేము గొడవపడ్డం..

### అసలు విషయం చెప్పిన త్రిష



సినీ ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ మంచి గుర్తింపు తెచ్చుకుని దూసుకుపోతున్నారు. కానీ నాలుగు పదుల వయసు దాటినా కూడా గ్లామర్ తో ఆకట్టుకుంటున్న హీరోయిన్స్ లో త్రిష, నయనతార గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ ఇద్దరూ ముద్దుగుమ్మలు తరగని అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఈ ఇద్దరూ హీరోయిన్స్ తమ తమ సినిమాలతో బిజీగా గడిపేస్తున్నారు. అయితే ఈ ఇద్దరు ముద్దుగుమ్మల మధ్య కోల్డ్ వార్ నడుస్తుందని ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తూనే ఉంది. ఈ అయితే ఈ ముద్దుగుమ్మలు ఎందుకు ఎడమొహం..పెడమొహంగా ఉంటున్నారు. ఈ ఇద్దరి మధ్యలో గొడవకు కారణం ఓ సినిమా అని కోలీవుడ్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంతకు అసలు మ్యాటర్ ఏంటంటే ఈ ఇద్దరూ హీరోయిన్స్ చాలా కష్టపడి హీరోయిన్స్ గా సక్సెస్ అయ్యారు. త్రిష చిన్న చిన్న క్యారెక్టర్స్ చేసుకుంటూ హీరోయిన్ గా మారి.. ఆ తర్వాత స్టార్ హీరోల సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలాగే నయన్ కూడా కష్టపడి హీరోయిన్ గా ఎదిగింది. ఈ ఇద్దరూ స్టార్ హీరోలందరి సరసన నటించారు. తెలుగు, తమిళ్ భాషల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అలాగే ఇప్పుడు భారీ రెమ్యునరేషన్స్ కూడా అందుకుంటున్నారు. కాగా ఈ స్టార్ హీరోయిన్స్ మధ్య ఒకానొక సందర్భంలో మంచి స్నేహం ఉండేది. కానీ ఇప్పుడు కోల్డ్ వార్ నడుస్తుం గతంలో దీని పై స్వయంగా త్రిష మాట్లాడుతూ.. ఇద్దరి మధ్య విభేదాలు ఉన్న మాట నిజమే అని తెలిపింది. అయితే ఆ విబేధాలు వృత్తిపరమైన కారణాల వల్ల వచ్చినవి కాదని.. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఇద్దరి మధ్య గ్యాప్ వచ్చిందని అన్నారు త్రిష. ఆ తర్వాత కాలం గడుస్తున్నా కొద్దీ మేము ఒకరినొకరు అర్థం చేసుకున్నామని తెలిపింది. దాంతో ఇప్పుడు మేము మంచి స్నేహితులం అయ్యాము అని చెప్పుకొచ్చింది త్రిష. అయితే ఈ ఇద్దరికీ మధ్య గ్యాప్ రావడానికి ఓ సినిమా కారణం అని గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో నయన్ కురివి అనే సినియమా కోసం హీరోయిన్ గా ఎంపిక అయ్యింది. కానీ చివరిలో ఆమె స్థానంలోకి త్రిష వచ్చింది. ఈ సినిమాతోనే ఈ ఇద్దరి మధ్య విభేదాలు మొదలయ్యాయని కోలీవుడ్ లో టాక్ వినిపిస్తుంది. ఇక ఈ ఇద్దరి సినిమాల విషయానికొస్తే.. త్రిష తెలుగులో చిరంజీవితో విశ్వంభర సినిమా చేస్తుంది. అలాగే అజిత్ తో ఓ సినిమా చేస్తుంది. అటు నయన్ కూడా తన సినిమాలతో బిజీగా ఉంది.

## లక్కీఛాన్స్ కొట్టేసిన కన్నడ కస్తూరి..

### కార్తీ సరసన ఆషికా రంగనాథ్



నాగార్జున 'నాసామిరంగ'తో తెలుగు ప్రేక్షకుల మనసుల్ని దోచేసింది కన్నడ కస్తూరి ఆషికా రంగనాథ్. అయితే.. అవకాశాలు మాత్రం ఈ ముద్దుగుమ్మకు అనుకున్న స్థాయిలో రాలేదనే చెప్పాలి. ప్రస్తుతానికి తెలుగులో చిరంజీవి 'విశ్వంభర'లో కీలక పాత్ర పోషిస్తున్నదని సమాచారం. ఇదిలావుంటే.. ఇతర భాషల్లో అషికాకు అవకాశాలు బాగానే ఉన్నాయి. కన్నడలో రెండుమూడు సినిమాలు చేస్తున్న ఈ అందాలభామ.. తాజాగా తమిళంలో ఓ భారీ ఆఫర్‌ని దక్కించుకుంది. ఆ సినిమానే 'సర్దార్ 2'. కార్తీ కథానాయకుడిగా రూపొందిన 'సర్దార్' తమిళనాట భారీ విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్‌గా 'సర్దార్ 2'ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు పీఎస్ మిత్రన్. ఇందులో హీరోయిన్‌గా నటించే ఛాన్స్‌ను కొట్టేసింది అషికా రంగనాథ్. అంతేకాక, సిద్దార్థ్ హీరోగా నటిస్తున్న 'మిస్ యు' సినిమాలో కూడా నటిస్తున్నది అషికా. ఇవి విజయాలు సాధిస్తే కోలీవుడ్‌లో ఈ అందాలభామకు మంచిరోజులొచ్చినట్టే

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com